## రేపటి నుంచి ప్రవచనాలు

**మోతీనగర్:** మోతీనగర్‌లోని శ్రీశృంగేరి శారద శంకరమఠంలో చిన్మయ మిషన్ స్వామి సాక్షి రూపానంద ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత –పురుషోత్తమ యోగము 15వ అధ్యాయం ప్రవచనం ఉంటుందని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. 15 నుంచి 19వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీశృంగేరి శారదా శంకరమఠంలో ఈ ప్రవచన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి



**ఓల్డ్ బోయిన్‌పల్లి:** డివిజన్‌లోని మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలని బీజేపీ నాయకుడు తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం సిండికేట్ బ్యాంక్ కాలనీ, సాయి పద్మజా ఎవెన్యూ ప్రాంతంలో పర్యటించారు. మ్యాన్‌హోళ్లను పరిశీలించారు. మ్యాన్‌హోళ్ల, వీధి దీపాల సమస్యలను స్థానికులు వివరించారు. సమస్యలపై త్వరలో అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అంజన్న, రమేష్, అరుణ్, హర్జీత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల తొట్టెల ఊరేగింపు



**ఆల్విన్‌కాలనీ:** ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్‌లో ఆదివారం బోనాల జాతర కార్యక్రమం నిర్వహించారు. దాతి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. కార్యక్రమంలో నాగరాజు, ఏడుపాయల శ్రీను, సూరిబాబు, సంగారెడ్డి శ్రీనివాస్, సత్యనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

**నిజాంపేట్:** 18వ డివిజన్ సాయి హనురాగ్ కాలనీ కావ్య అవెన్యూ రోడ్డు నంబర్ 1లో డ్రైనేజీ సమస్యను ఆదివారం మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. డివిజన్ అధ్యక్షులు రాజేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, శ్రీకాంత్, రామకృష్ణ, విజయ్, భరత్ పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు.. మరమ్మతులేవి ?

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**



ఆంజనేయ నగర్ చౌరస్తాలో గుంతలు పడిన రోడ్డు

**మూసాపేట:** మూసాపేటలోని పలు రహదారులు అధ్వానంగా మారాయి. రోడ్లపై భారీ గోతులతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వేగంగా వెళ్తున్న రోడ్డుపై సడన్‌గా గుంత ఉండటంతో ద్విచక్ర వాహనదారులు అందులో పడి గాయాల పాలవుతున్నారు. అంతేకాకుండా వాహనాలు కూడా దెబ్బ తింటున్నాయి. మూసాపేట ప్రధాన రహదారిపైనే పలుచోట్ల గుంతలు ఉన్నాయి. వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరి వాహనాల రాకపోకలతో మరింత పెద్దవిగా మారుతున్నాయి. వాహనాలు దెబ్బ తినడమే కాక నడుములు విరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇదే రహదారిలో కార్యాలయానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు. అయినా వారికి ఈ గుంతలు కనపడకపోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారే కాక ఆంజనేయ నగర్, మూసాపేట, భరత్‌నగర్‌లోని పలు రహదారులు అభివృద్ధి పేరిట తవ్వి మళ్లీ మరమ్మతులు చేయకపోవటంతో వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు నిలిచి ఇబ్బందిగా మారుతున్నది. రోడ్డంతా చిత్తడిగా మారటంతో పాదాచారులు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

- ఆంజనేయ నగర్ చౌరస్తా మలుపులోనే భారీగా గుంతలు ఉన్నాయి. ఒకేచోట మూడు, నాలుగు గుంతలు ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి హైటెక్ సిటీకి వెళ్లే దారిలో చౌరస్తా వద్ద మలుపు తీసుకుని ఎత్తుకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు ఎక్కువగా ఉండటంతో వాహనాలు దెబ్బతిని నడుములు విరుగుతున్నాయని పేర్కొంటున్నారు.
- ఇదే చౌరస్తాలోని ఆంజనేయ నగర్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డు కొద్దిగా ఎత్తుగా వేయడంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలుస్తుంది. వాహనాలు వేగంగా వెళ్లటంతో వర్షపు నీరు చిమ్మి పాదాచారులపై పడుతుంది. దీంతో చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి. ఆ రోడ్డును సమాంతరంగా వేయాలని స్థానికులు కోరుతున్నారు.
- ఆంజనేయ నగర్ చౌరస్తా నుంచి కాలనీలోకి వెళ్లే దారిలో గతంలో వాటర్ పైపులైన్‌లు వేసి మరమ్మతులు చేశారు. కానీ ఈ రోడ్డుపై కొన్ని చోట్ల గుంతలు ఏర్పడి ఎక్కడికక్కడ నీరు నిలిచిపోతుంది.
- మూసాపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై, మూసాపేట చౌరస్తాలో చిన్నపాటి గుంతలు ఉన్నాయి.
- భరత్‌నగర్ కాలనీలో ఇటీవల మంచినీటి పైపులైన్ పనులు జరిగాయి. మరమ్మతులు చేసినప్పటికీ ఇప్పటికీ అక్కడక్కడా పైపులైన్‌ను లీకేజీ కావటంతో మళ్లీ తవ్వి మరమ్మతులు చేస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్డంతా బురదతో చిత్తడిగా మారుతోంది. ఆలయాలకు వెళ్లే భక్తులు చిత్తడి రోడ్డుపై నడుస్తూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. భరత్‌నగర్ కాలనీ మార్కెట్ రోడ్డు కూడా మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.
- గూడ్స్‌షెడ్ రోడ్డు నుంచి భరత్‌నగర్ కాలనీకి వెళ్లే దారిలో కంకర తేలి, దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.
- మూసాపేటలోని యాదవబస్తీ, వడ్డెర బస్తీ, జనతానగర్‌లలోనూ అభివృద్ధి పేరిట తవ్వి మరమ్మతులు చేయని రోడ్డులలో వెంటనే మరమ్మతులు చేయాలి.



గూడ్స్‌షెడ్ రోడ్డు నుంచి భరత్‌నగర్‌కు వెళ్లే దారిలో కంకర రోడ్డు



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద గుంతలుగా ఉన్న రోడ్డు

### మరమ్మతులు చేయాలి



ఆంజనేయనగర్ చౌరస్తాలో ఒకే చోట భారీ గుంతలు ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం , సాయంత్రం వేళల్లో వాహనాలు గందరగోళంగా మారి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నది. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలి.

– మున్నా పాషా

### లీకేజీల వల్ల సమస్య

గుంతలున్న రోడ్డు పై భాగంలో మంచినీటి లీకేజీలు ఉండటంతో ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. వాటర్ వర్క్స్ అధికారులు లీకేజీ సమస్యలను పరిష్కరించిన తరువాతనే గుంతలకు మరమ్మతులు చేస్తాం. డివిజన్ పరిధిలో ఎక్కడ గుంతలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మతులు చేస్తాం.

– శంకర్,బాలాజీనగర్ డీఈ

# సమస్యల పరిష్కారానికి కృషి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్



బొడ్రాయికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ నర్సింహాయాదవ్ తదితరులు

**కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్**

**ఓల్డ్ బోయిన్‌పల్లి:** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మనసా సరోవర్ హైట్స్ కాలనీలో కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖీ కార్యక్రమంలో మాట్లాడారు. వర్షకాలంలో ఏర్పడే ఇబ్బందులపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో వర్షం పడితే మనసా సరోవర్ హైట్స్ మొత్తం నీట మునిగి వారం రోజుల వరకు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో రూ.18 కోట్ల వ్యయంతో బాక్స్ డ్రైనేజీని నిర్మించి, సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయించడంతో సమస్యలు తొలగిపోయాయని అన్నారు. డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఏ సమస్య వచ్చినా కాలనీ వాసులు తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించామని అన్నారు. అనంతరం కార్పొరేటర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గోపాల్ మలయాత్ర, నిరంజన్ మిశ్ర, గిలియన్ విన్‌సెంట్, ప్రియాంక యాదవ్, అమిత్ అగర్వాల్, అజయ్, ఉమా, జయదేవ్, జయ సారంగి తదితరులు పాల్గొన్నారు. పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కోరారు. ఆదివారం ఫిరోజ్‌గూడలో నిర్వహించిన బొడ్రాయి పండగలో ఆయన పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎడ్ల కవిత, ప్రభాకర్, రాజు, భాషయ్య, మల్లారెడ్డి, సురేష్, మహేష్, మనోజ్, సూరి, గడ్డం కృష్ణయాదవ్, లచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ విశ్రాంత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఆల్విన్‌కాలనీ:** ఆల్విన్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అలాట్‌మెంట్ చేసిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోకుండా కూకట్‌పల్లి మండల, జీహెచ్‌ఎంసీ అధికారులు అడ్డుపడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని పలువురు కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్ రెడ్డిని ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆల్విన్ కంపెనీ కార్మికులకు నాటి ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి మండల పరిధిలోని 336 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిని కేటాయించింది. ఆ స్థలంలో విశ్రాంత కార్మికులు ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. కార్మికుల వేతనం నుంచి ప్రభుత్వ రేటు ప్రకారం మొత్తాన్ని జమ చేసుకుని ఇళ్ల స్థలాన్ని నాడు కేటాయించారని, నేడు ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ఎవరో అనామకులు ఫిర్యాదు చేస్తే ఇళ్లు నిర్మించుకోకుండా అడ్డుపడుతున్నారని వాపోయారు. నాటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఏడీ సర్వే చేసి స్థలాన్ని కేటాయించినప్పటికీ మండల, జీహెచ్‌ఎంసీ అధికారులు ఇళ్లు నిర్మించుకోకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వేంనరేందర్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి. భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆదిల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



పూజలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తదితరులు

**కూకట్‌పల్లి:** బాలానగర్ ఫిరోజ్‌గూడలో ఆదివారం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మయ్య, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, బాల నరసింహ, ఆకుల నరేందర్, శేఖర్, గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన



**మోతీనగర్:** అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లో 30 లక్షల వ్యయంతో నిర్మించబోతున్న రోడ్లను, నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను ఆదివారం కార్పొరేటర్ సబిహా బేగం పరిశీలించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, పార్వతమ్మ పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్

**చింతల్:** చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బుడాఖాన్ స్ట్రాంగ్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. మాస్టర్ బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ ఎల్లేష్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. జైగౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేశంగౌడ్ విద్యార్థులకు గ్రీన్ బెల్టు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్‌లు మహేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానిస్తున్న నిర్వాహకులు



జేఎన్‌టీయూలో రేణుకా ఎల్లమ్మ బోనాల ఉత్సవంలో విద్యార్థులు, సిబ్బంది

## గోరింటాకు ఉత్సవాలు

**ఆల్విన్‌కాలనీ:** కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ సమ్మక్క, సారమ్మ దేవాలయ ప్రాంగణమందు ఆదివారం ఆషాఢ మాస ఉత్సవాల్లో భాగంగా బీజేపీ మహిళా నాయకురాలు శ్రీలత ఆధ్వర్యంలో గోరింటాకు ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ హాజరై రాధాకృష్ణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరింటాకు ద్వారా ఆరోగ్యం, ఆధ్యాత్మికత, ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. గోరింటాకు పాటలు, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో సంధ్య, సుకన్య, అరుణ, కావ్య, ఉమ, శైలు, ఆండాల్, సులోచన, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# బోనమెత్తి.. మొక్కులు చెల్లించి

- వైభవంగా ఆషాఢమాస బోనాలు
- ఆలయాలకు బారులు తీరిన భక్తులు
- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు



అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు

**ఆల్విన్‌కాలనీ:** బోనాల పండుగ సందర్భంగా తులసినగర్‌లోని ఉజ్జయిని మహంకాళి నగర్‌లో బోనాల ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీమహంకాళి అమ్మవారికి పూజలు**

**కూకట్‌పల్లి:** కైత్లాపూర్‌లోని మహంకాళి అమ్మవారి బోనాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఆల్విన్‌కాలనీ...**

ఆల్విన్‌కాలనీ డివిజన్, కమలమ్మ కాలనీలో సీనియర్ నాయకుడు పాండుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మూసాపేట:** ఫతేనగర్ డివిజన్ హెచ్‌పీ రోడ్డులోని మైసమ్మ తల్లి ఆషాఢమాస బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ, అనంతరం మహిళలు బోనాల సమర్పించారు. డప్పుల దరువులతో పోతరాజుల విన్యాసాలతో బోనాలు, ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, తూము జగదీష్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా కనకదుర్గమ్మ బోనాలు**

**ఓల్డ్ బోయిన్‌పల్లి:** అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్‌లో శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి, మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, అధ్యక్షుడు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు జరిగాయి. పోతరాజుల నృత్యాలు, శివసత్తులు పూనకాలతో అమ్మవారికి పసుపు కుంకుమలతో భక్తులు బోనాలను సమర్పించారు. కార్పొరేటర్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**జేఎన్‌టీయూలో రేణుకా ఎల్లమ్మ బోనాలు**

**బాలానగర్:** జేఎన్‌టీయూలో రేణుకా ఎల్లమ్మ బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.



బోనాల ఊరేగింపులో తొట్టెలను తీసుకెళ్తున్న భక్తులు



పూజలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



పూజలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

## బొడ్రాయికి పూజలు



**మూసాపేట:** మూసాపేటలోని బొడ్రాయికి గ్రామ పెద్దలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం ఆదివారం మూసాపేట గ్రామంలోని బొడ్రాయికి పూజల అనంతరం బోనాల వేడుకలు మొదలవుతాయని తెలిపారు. కార్యక్రమంలో తూము శైలేష్ కుమార్, సప్పిడి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన

**నిజాంపేట్:** ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 13న జరిగే దివ్యాంగుల మహాగర్జనను జయప్రదం చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుగొండ వెంకటస్వామి, తన్నీరు చిరంజీవి అన్నారు. న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో బాచుపల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఆదివారం దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. బాచుపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఏ.నరసింహ, ప్రధాన కార్యదర్శిగా హెచ్.ఆనంద్, లాజర్, సురేందర్, రవి, పాండు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు బాధితులకు పరిహారమివ్వాలి : సీపీఎం



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

**కూకట్‌పల్లి:** కల్తీకల్లు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సాయిచరణ్‌కాలనీ, ఆదర్శనగర్, ఇంద్ర హిల్స్, అడ్డగుట్ట తదితర బస్తీల్లో కల్తీకల్లు తాగి అనారోగ్యానికి గురైన సుమారు 30 మంది వరకు ఉన్నారని, మరణించిన కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కల్లు దుకాణ యాజమాన్యాలపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి ఎం. శంకర్, సాయిరెడ్డి, లక్ష్మీపతిరావు, బసవరాజ్, లక్ష్మమ్మ, మంగమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఏర్పాట్లపై సమావేశం



**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిని చిత్తారమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా ఆలయంలో కార్యనిర్వాహణాధికారి అంజయ్యతో సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆదివారం జరిగే బోనాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు కార్యనిర్వాహణాధికారికి సూచించారు. సమావేశంలో మాధవరం శ్రీనివాస్‌రావు, మేకల సుదర్శన్, శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్, కృష్ణారావు, వెంకట్రావు, శ్రీనివాస్, అంకెనపల్లి రమేష్, రాజు యాదవ్, తూర్పటి కృష్ణవేణి, యంజాల సుజాత, నాగమణి పాల్గొన్నారు.